Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 65 | Wednesday 05.02.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి : 6 | సంచిక : 65 | బుధవారం 05.02. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

## మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను...

# నెరవేరుస్తాం



న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశామని ప్రధాని మోదీ తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాణంపై చర్చ సందర్భంగా మోదీ ప్రసంగించారు. రాష్ట్రపతి ప్రసంగం మాలో ఆత్మవిశ్వాసం నింపింది. మరోసారి

మిగతా 2 లో

## తిరుమలలో...

# రథసప్తమి వేడుక..

సూర్యప్రభ వాహనంపై శ్రీవారు



తిరుమల, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : సూర్య జయంతిని పురస్కరించుకుని మంగళవారం నాడు తిరుమలలో రథసప్తమి ఉత్సవాన్ని టీటీడీ వైభవంగా నిర్వహించింది. ప్రతి ఏటా మాఘ శుద్ధ సప్తమినాడు ఈ ఉత్సవాన్ని తిరుమలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఒకే రోజున శ్రీమలయప్ప స్వామివారు సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై అనుగ్రహించడం విశేషం. ఈ కారణంగా ఈ ఉత్సవాన్ని అర్ధ బ్రహ్మోత్సవం, మినీ బ్రహ్మోత్సవం, ఒకరోజు బ్రహ్మోత్సవంగా పిలుస్తుంటారు. రథసప్తమి పర్వదినాన్ని తిరుమలలో క్రీ.శ 1564 నుండి జరుపుతున్నట్లుగా శాసనాధారాలు ఉన్నాయి. సూర్యోదయం నుండి

మిగతా 2 లో

## ఏపీలో కులగణన సర్వే...

# వెంటనే చేపట్టాలి

సీఎం చంద్రబాబుకు కీలక సూచన



విజయవాడ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల గణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు. అలాగే కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మనమెంతో మనకంతా అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాల్సి ఉందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాల్సి

మిగతా 2 లో

## భూప్రపంచానికి సూర్యోదయంతోనే...

# వెలుగులు : మంత్రి

ఆ రంగులు తొలగిస్తాం..మంత్రి ఆనం



నెల్లూరు, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : హిందూ ధర్మాలు, ఆలయాలను కాపాడాలనేది సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన అని ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. హిందువులకు ఆరాధ్య దైవమైన శ్రీ సూర్యనారాయణ స్వామి పండుగే రథసప్తమి అని చెప్పారు. భూప్రపంచానికి సూర్యోదయంతోనే వెలుగులు నిండుతాయని అన్నారు. సీఎం చంద్రబాబు సూచనతో అరసవెల్లిలో జరిగే రథసప్తమి వేడుకలను, రాష్ట్రంలో జరిగే వేడుకలను ఈ ఏడాది

మిగతా 2 లో

## సమయం వచ్చినప్పుడు...

# సమాధానం చెబుతాం

తిరుపతిలో ఇవాళ మేం ఓడి గెలిచాం... వాళ్లు గెలిచి ఓడిపోయారు: రోజా

తిరుపతి డిప్యూటీ మేయర్ పదవి టీడీపీ కైవసం - తీవ్రస్థాయిలో స్పందించిన రోజా

వ్యవస్థల ఉదాసీన వైఖరి, అధికార దుర్వినియోగం గెలిచాయని వ్యాఖ్యలు



తిరుపతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పదవి టీడీపీ కైవసం కావడం తెలిసిందే. దీనిపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్రస్థాయిలో స్పందించారు. తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ

మిగతా 2 లో

## బాబుపాలనలో రాష్ట్రం...


# సుభిక్షం అవుతుంది

అన్ని కార్యక్రమాలు విజయవంతం అవుతాయి : మాడుగుల నాగఫణి శర్మ

ఇటీవల మాడుగుల నాగఫణిశర్మకు పద్మశ్రీ పురస్కారం

నేడు సచివాలయంలో చంద్రబాబును కలిసిన నాగఫణిశర్మ

చంద్రబాబుకు ఆశీర్వచనాలు పలికిన అవధాని



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు మాడుగుల నాగఫణి శర్మ 'పద్మశ్రీ' పురష్కారం పొందిన సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. చంద్రబాబుకు ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ... చంద్రబాబు కీర్తి మరింత ఇనుమడిస్తుందని, ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షం అవుతుందని చెప్పారు. ప్రజల కోసం చేపట్టిన

మిగతా 2 లో



## తీన్మార్ మల్లన్న ఇతర కులాలను దూషించడం...

# సరికాదు : మంత్రి

తీన్మార్ మల్లన్నకు బీ ఫారం ఇచ్చి గెలిపించుకున్నామన్న మంత్రి

జిల్లాకు మంత్రిగా ఉన్న నేను... పార్టీ అభ్యర్థి ఓడిపోవాలని కోరుకుంటానా? అని ప్రశ్న

వ్యక్తిగతంగా విమర్శిస్తే పట్టించుకోనని, ఒక కులాన్ని దూషించడం సరికాదన్న మంత్రి

హైదరాబాద్,**చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : తీన్మార్ మల్లన్న బీసీ సభను ఏర్పాటు చేసి ఇతర కులాలను దూషించడం సరికాదని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీసీ సభలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై సొంత పార్టీలోని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన

మిగతా 2 లో

## స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలనే ఉద్దేశంతోనే...

# ప్రత్యేక ప్యాకేజీ : కేంద్రమంత్రి



ఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : విశాఖ స్టీల్ ప్లాంట్ పై పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ వెల్లడించారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలనే ఉద్దేశంతోనే రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ని ప్రకటించినట్లు లోక్ సభ సాక్షిగా కేంద్ర మంత్రి తెలిపారు. జనవరి 31 నుంచి పార్లమెంట్

మిగతా 2 లో

# సంపాదకీయం

## ఎన్నికలకు వ్యూహకర్తలు అనివార్యమేనా..?

ఎన్నికలు జరుగుతున్నాయంటే వ్యూహకర్తల అవసరం ప్రతి పార్టీకి ఉంటుంది. రాజకీయాల్లో దక్కామొక్కీలు తిన్న పార్టీ అధినేతలు, అనుభవం, వ్యూహాలలో పేరున్న వారు కూడా ఎన్నికల వ్యూహకర్తలపైనే ఆధారపడుతున్నారు. అంటే వీరి ప్లానింగ్ సక్రమంగా లేకనా? జనం నాడి గతంలో మాదిరిగా పట్టుకోలేకపోతున్నారా? జనరేషన్ గ్యాప్ తో ఈ సమస్య వచ్చిందా? అన్న ప్రశ్నలు పక్కన పెడితే ఎన్నికల్లో అన్ని పార్టీలకూ స్ట్రాటజిస్టుల అవసరం మాత్రం ఉందని అంటున్నారు. అందుకోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించడానికి కూడా పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశంలోని అన్ని పార్టీల పరిస్థితి అలాగే ఉంది. పశ్చిమ బెంగాల్ లోమమత బెనర్జీ కూడా శాసనసభ ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ ను ఎన్నికల వ్యూహకర్తగా నియమించుకుని మూడోసారి విజయం సాధించారు. గతంలో నేతలు ఒక అంచనా వేసేవారు. నియోజకవర్గాల వారీగా నేతలను ఎంపిక చేసేవారు. దానికి అనేక పద్ధతులను పాటించేవారు. సామాజికవర్గంతో పాటు ధనంతో పాటు పట్టు నేతలకు ఉందా? అని పరిశీలన చేసి టిక్కెట్లు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు జనం మూడ్ మారింది. ప్రజలు ఏం కోరుకుంటున్నారు? ఎవరిని తమ నేతగా భావిస్తున్నారో తెలియని పరిస్థితి ఉంది. సంక్షేమ పథకాలతో పాటు చేసిన అభివృద్ధి కూడా ఏ మాత్రం పనిచేయడం లేదని గతకొన్ని ఎన్నికల ఫలితాలు తేల్చిచెప్పాయి. జనం మూడ్ ను బట్టి అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. అది ఒక్కరి వల్ల కాదు. అందుకు టీం అవసరం. సర్వేలు అంతే ముఖ్యం. జనాభిప్రాయానికి అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేస్తే అధికారానికి దగ్గరవుతామన్న నమ్మకం ఇటీవల పార్టీ నేతల్లో పెరిగిపోయింది. అందుకే ఎన్నికల వ్యూహకర్తలకు డిమాండ్ పెరిగిపోయింది. ప్రశాంత్ కిషోర్ అందుకున్న వరస విజయాల తర్వాత ఈ ట్రెండ్ మరింత ఎక్కువయింది. తెలుగు రాష్ట్రాల ఎన్నికలను కూడా పరిశీలిస్తే ఇది మరింత అర్ధమవుతుంది. 2024 ఎన్నికల్లో రాబిన్ శర్మ తెలుగుదేశం పార్టీకి ఎన్నికల వ్యూహకర్తగా పనిచేశారు. ఇక ప్రశాంత్ కిషోర్ టీం నుంచి వచ్చిన రుషిరాజ్ ఐప్యాక్ టీంకు సారథ్యం వహించి వైసీపీ వ్యూహకర్తగా నిలిచారు. రాబిన్ శర్మ షో టైమ్, రుషిరాజ్ ఐప్యాక్ టీంలతో తాముచేయాల్సిందంతా చేశారు. అభ్యర్థులఎంపిక నుంచి సోషల్ మీడియాలో ప్రత్యర్థిపార్టీలపై విమర్శలు, సొంత పార్టీ మ్యానిఫెస్టోను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి పనులు చేశారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో రాబిన్ శర్మ ఏక్ నాథ్ షిండే కోసం, నరేష్ అరోరా అజిత్ పవార్ కోసం పనిచేశారు. రెండుపార్టీలను విజయం వైపు నడిపించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ తరుపున సునీల్ కనుగోలు పనిచేశారు. కానీ ఫలితం కనిపించ లేదు. తెలంగాణ, కర్ణాటక ఎన్నికల్లో సక్సెస్ అయిన సునీల్ కనుగోలు మహారాష్ట్ర ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీకి అధికారాన్ని సాధించిపెట్టలేకపోయారు. అంతెందుకు ఎంతమందినో ముఖ్యమంత్రులను చేసి, దేశంలోనే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిషోర్ మొన్నటి ఉప ఎన్నికల్లో బీహార్ లో తమ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపి గెలిపించుకోలేకపోయారు. నరేష్ అరోరా టీం గత ఎన్నికల్లో నెల్లూరు వైసీపీఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి పనిచేసినా అనుకూల ఫలితం రాలేదు. అంటే ఒక విషయం మాత్రం అర్థమవుతుంది. కేవలం వ్యూహకర్తలతోనే గెలవాలనుకుంటే కుదరదని కూడా ఎన్నికల ఫలితాలు తేల్చిచెప్పాయి. అలాగే వ్యూహకర్త లేకుండా ఎన్నికలకు వెళ్లడం కూడా కష్టమే. గతంలో ఎవరూ ఎన్నికల వ్యూహకర్తలను నియమించుకో లేదు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండుసార్లు కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చినప్పుడు ఎన్నికల వ్యూహకర్తలను నియమించుకోలేదు. అలాగే చంద్రబాబు నోటి నుంచి కూడా 2009 ఎన్నికల వరకూ ఎన్నికల వ్యూహకర్త అనే మాట వినిపించేది కాదు. కానీ వైఎస్ జగన్ వైసీపీ పెట్టిన తర్వాత, లోకేష్ టీడీపీలో క్రియాశీలం అయిన తర్వాత మాత్రమే స్ట్రాటజిస్ట్ ల ప్రభావం పెరిగిపోయింది. వారి మాటకు విలువ ఎక్కువయింది. టిక్కెట్ల దగ్గర నుంచి అన్ని వారు చెప్పినట్లే నడుచుకుంటున్నారు. కానీ వ్యూహకర్తల వల్ల కూడా ఎక్కువ సార్లు గెలిచింది లేదు. మొత్తం మీద ఏపీలో వ్యూహకర్తల కల్చర్ మొదలయిన నాటి నుంచి వారి చేతుల్లోకే పార్టీ అధినేతలు వెళ్లిపోయినట్లే కనిపిస్తుంది. మరో వైపు బిహార్ ఉప ఎన్నికల్లో పోటీ చేసిన 'ఎన్నికల వ్యూహకర్త' ప్రశాంత్ కిషోర్ కు చెందిన పార్టీ 'జన్ సురాజ్' అన్ని స్థానాల్లోనూ ఓడిపోయింది. నాలుగు స్థానాల్లో పోటీ చేస్తే, మూడింటిలో డిపాజిట్లు కోల్పోయింది. ఈ ఓటమిపై ప్రశాంత్ కిషోర్ స్పందించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన కొద్దిసేపటికి పాట్నాలో విలేకరులతో మాట్లాడిన ప్రశాంత్ కిశోర్ .. తమ పార్టీ పోటీ చేసిన నాలుగు స్థానాల్లో పోలైన మొత్తం ఓట్లలో 10 శాతం ఓట్లను గెలుచుకున్నామని తెలిపారు. అయితే వీటిలో మూడు స్థానాల్లో రాష్ట్రీయ జనతాదళ్ ఓటమి చెందడంలో తమ పార్టీ పాత్ర ఉందన్న వాదనను ఆయన తోసిపుచ్చారు. "ఆర్జేడీ 30 ఏళ్ల పార్టీ. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి కుమారుడు మూడో స్థానంలో నిలిచాడు. అందుకు జన్ సూరజ్ ను తప్పుపట్టవచ్చా? బెలాగంజ్ లో ముస్లిం ఓట్లన్నీ జనతాదళ్ యునైటెడ్ అభ్యర్థికే పడ్డాయి. ఇమామ్ గంజ్ లో జన్ సూరాజ్ ఎన్డీయే ఓట్లను చీల్చింది. లేదంటే కేంద్ర మంత్రి జితన్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా విజయావకాశాలు ఎక్కువగా ఉండేవి" అని ప్రశాంత్ కిశోర్ వివరించాడు. రిజర్వ్ స్థానం అయిన ఇమామ్ గంజ్ లో జితన్ మాంఝీ కోడలు దీప ఆర్జేడీ అభ్యర్థిని 6 వేల కంటే తక్కువ ఓట్ల తేడాతో ఓడించారు. జన్ సురజ్ అభ్యర్థి జితేంద్ర పాశ్వాన్ 37 వేల పైచిలుకు ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. నాలుగు సీట్లలో మూడింటిలో జన్ సురాజ్ అభ్యర్థులు మొత్తం ఓట్లలో ఆరో వంతు కంటే తక్కువ ఓట్లు సాధించి డిపాజిట్లు కోల్పోయారు. ఈ విషయంపై ప్రశాంత్ కిశోర్ స్పందిస్తూ.. "అది ఆందోళన కలిగించే విషయం కాదు. ఇంతకాలం బీహార్ ను పరిపాలించినప్పటికీ, రాష్ట్ర వెనుకబాటుతనాన్ని అంతం చేయడంలో ఎన్డీయే విఫలం కావడం ఆందోళన కలిగించే విషయం" అన్నారు. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో జన్ సురాజ్ ఒంటరిగా పోటీ చేస్తుందని, మొత్తం 243 స్థానాల్లో పోటీ చేస్తుందని చెప్పారు.

## మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను...

మా ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు కృతజ్ఞతలు. వికసిత్ భారత్ సాధనే మా ప్రభుత్వ లక్ష్యం మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను నెరువేరుస్తాం. గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అని నినాదాలు మాత్రమే చేశాయి. కొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టిసారించారు. మేం మాత్రం ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇవ్వడంపై దృష్టిపెట్టాం. దేశంలో పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం. కొందరు నేతలు పేదల గుడిసెల వద్ద వారితో ఫోటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తారు. సభలో పేదల గురించి మాట్లాడితే.. ఫోటోలకు ఫోజులిచ్చిన నేతలు మొహం విసుగ్గా పెడతారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే.. గ్రామాలకు 16పైసలే చేరుతోంని గతంలో ఓ ప్రధాని వాపోయారు. అప్పట్లో ఢిల్లీ నుంచి గల్లి వరకూ ఒకే ప్రభుత్వం వున్నా అదే పరిస్థిఇ ఉండేది. కానీ, ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోంది. నగదు బదిలీ ద్వారా నేరుగా ప్రజలకే ఇప్పుడు సొమ్ము అందుతోంది.

పదికోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం :

ప్రజల సొమ్ము ప్రజల చేతికే అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పదికోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో తరచూ రూ. లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలే లేవు. కొందరు శీష్ మహల్ నిర్మాణంకోసం అవినీతి చేస్తారు. మా హయాంలో మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్. జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగింది. మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజలకోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు. దేశాభివృద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయారవుతోంది. మేం అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ. 400 ఉండేది. మా ప్రభుత్వం రాగానే ఎల్ఈడీ బల్బును రూ. 40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ. 20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్ల మళ్లీ గెలుస్తున్నాం. హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. మహారాష్ట్రలోనూ తిరిగి అధికారంలోకి వచ్చాం అని ప్రధాని వివరించారు.

## భూప్రపంచానికి సూర్యోదయంతోనే...

రాష్ట్ర పండుగగా గుర్తించామని అన్నారు. అరసవెల్లిలో జరిగే వేడుకల్లో సీఎం చంద్రబాబు పట్టవస్త్రాలు సమర్పించాల్సి ఉందని... కానీ ఎన్నికల కోడ్ వల్ల అధికారులనే పట్టువస్త్రాలు సమర్పించాల్సిందిగా ఆదేశాలిచ్చామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గుర్తుచేశారు. నెల్లూరు మూలాపేట శివాలయంలోని సూర్యభగవానుడికు ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు. అనాధిగా తమ కుటుంబం రథసప్తమి పూజలు నిర్వహిస్తుందని వివరించారు. రాష్ట్రంలో పలు ఆలయాల పుననిర్మాణానికి నిధుల కేటాయింపులు జరుగుతున్నాయన్నారు. నెల్లూరు జిల్లాలో 18 ఆలయాల పున నిర్మాణాలకు రూ. 38కోట్ల నిధులు విడుదలయ్యాయని ప్రకటించారు. మహాశివరాత్రి రోజున శ్రీశైలం, మహానంది, శ్రీకాళహస్తి, దాక్షారామంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు. మూలాపేట శివాలయం అభివృద్ధికి మంత్రి నారాయణతో కలిసి ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఏపీలో రాతికట్టడాలకు గత జగన్ ప్రభుత్వంలో రంగులు వేయడం వల్ల పవిత్రతను కోల్పోయాయని తెలిపారు. ఆ రంగులు తొలగించి, వాటిని కాపాడుతామన్నారు. చరిత్ర, పవిత్రతను భవిష్యత్తు తరాలకు అందిస్తామని చెప్పారు. అందుకు ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తాం. భక్తులు తమ ప్రభుత్వానికి అండగా ఉన్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

## బాబుపాలనలో రాష్ట్రం...



కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తాయని... ఆయన ఆలోచనలన్నీ కార్యరూపం దాల్చుతాయని అన్నారు. అమరావతి రాజధాని పూర్తై ప్రపంచంలో మేటి నగరం అవుతుందని, పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తై ప్రజలకు మేలు జరుగుతుందని నాగఫణి శర్మ అన్నారు. ముఖ్యమంత్రిని ఈ మేరకు ఆయన ఆశీర్వదించారు. 'పద్మశ్రీ' వచ్చిన సందర్భంగా నాగఫణి శర్మను అమరావతికి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు... ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ... దేశంలో సీఎం చంద్రబాబు వంటి ముందు చూపు ఉన్న నేత మరొకరు లేరని అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రోత్సహించడంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు తీసుకున్న చర్యలను ఆయన కొనియాడారు. చంద్రబాబు విజన్ వల్లనే హైదరాబాద్‌కు ఐటీ వచ్చిందని... ఆయన ముందు చూపు లక్షల మంది జీవితాల్లో వెలుగులు తెచ్చిందని అన్నారు. రాళ్లు, రప్పలతో నిండిన మాదాపూర్ ప్రాంతం భవిష్యత్‌లో ఎలా ఉండబోతుందో చంద్రబాబు 30 ఏళ్ల క్రితమే ఊహించారని నాగఫణి శర్మ అన్నారు. ఐటీ కంపెనీలతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. ఈ ప్రాంతం అంతా ఐటీ కంపెనీలతో, ఐటీ ఉద్యోగులతో నిండిపోతుంది... దేశ, విదేశాలకు చెందిన ప్రజలు ఇక్కడికి వచ్చి పనిచేస్తారు... అలాంటి ఈ ప్రాంతంలో మన సంస్కృతి, సాంప్రదాయాలు వెల్లివిరియాలి... అవధాన ప్రక్రియ బతకాలి... ప్రజలందరికీ మన కీర్తి, మన భాష, మన ఆచారాలు తెలియాలని చంద్రబాబు ఆనాడే మాకు అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటుకు స్థలం మంజూరు చేశారు అని నాగఫణి శర్మ వివరించారు. పెద్ద పెద్ద ఐటీ సంస్థల మధ్యలో మన తెలుగు సంస్కృతి ఉండాలని ఆయన చేసిన ఆలోచన వల్లనే నాడు అక్కడ అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటు చేసినట్లు నాగఫణి శర్మ వెల్లడించారు.


## కాకినాడ వినాయక వైన్స్...

# వినూత్న ఆఫర్

## లక్కు కోసం లిక్కర్

కాకినాడ : కాకినాడలోని వినాయక వైన్స్ నిర్వాహకులు వినూత్న ఆఫర్ ప్రకటించారు. మందు తాగండి .. థాయ్లాండ్ వెళ్లండి అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. తమ దుకాణంలో అన్నిరకాల బ్రాండ్లు దొరుకుతాయని.. మద్యం కొన్న వారికి టోకెన్లు ఇస్తామని ప్రకటించారు. కావాల్సిన బ్రాండ్‌ను తాగడమే కాదు.. ఫ్రీగా థాయ్లాండ్ వెళ్లే అదృష్టాన్ని పరీక్షించుకోండి అంటూ ఆఫర్ ఇచ్చారు. మందుబాబులు తమ షాపులో లిక్కర్ కొంటే.. టోకెన్ ఇస్తామని.. వాటిని లాటరీ తీస్తామని చెబుతున్నారు. లాటరీలో పేర్లు ఉన్నవారికి కారు, బైక్, సెల్ఫోన్ వంటి గిఫ్టను కూడా ఇస్తామని ప్రకటించారు. లాటరీలో మొదటి బహుమతిగా.. థాయ్లాండ్ వెళ్లొచ్చు అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ఆఫర్ ఇప్పుడు ఏపీలోనే కాదు.. దేశవ్యాప్తంగా వైరల్ అవుతోంది. ఈ ప్రకటన చూసిన మందుబాబులు.. కిక్కు కోసం కాకున్నా.. లక్కు కోసం లిక్కర్ ఎక్కిస్తున్నారు. ఇప్పుడే కాదు.. గతంలోనూ వైన్స్ నిర్వాహకులు వివిధ ఆఫర్లు ప్రకటించారు. ఇటీవల అన్నమయ్య జిల్లా, రాజంపేట ప్రాంతాల్లో మద్యం దుకాణాల ముందు ఆఫర్ల బ్యానర్లు దర్శనమిచ్చాయి. 'ఈ షాపులో క్వాటర్ కొంటే.. మందు తోపాటు ఓ గుడ్డు, ఓ గ్లాసు, ఓ వాటర్ ప్యాకెట్ ఫ్రీ' అని బ్యానర్లు పెట్టారు. లిక్కర్ సేల్స్ పెంచుకోవడానికి వైన్ షాపుల నిర్వాహకులు ఈ ప్లాన్ వేశారు. ఈ ఆఫర్ ప్రకటించిన తర్వాత ఆయా షాపుల్లో లిక్కర్ సేల్స్ పెరిగాయని అంటున్నారు. ఏపీలో చాలాచోట్ల మద్యం షాపులకు టెండర్లు వేసిన వారు బయట నుంచి అప్పుతెచ్చి పెట్టుబడి పెట్టారు. తక్కువ వడ్డీకి తీసుకొచ్చినా.. లక్షలకు రెండు రూపాయలు ఉంటుంది. తక్కువలో తక్కువ రూ. 20 లక్షల వరకు అప్పులు చేసిన షాపులు పెట్టిన వారు ఎందరో ఉన్నారు. ఆ అప్పునకు నెలకు రూ. 40 వేలు వడ్డీ అవుతుంది. ఆ వడ్డీ, సిబ్బంది జీతాలు, షాపు నిర్వహణ ఖర్చులు.. అన్నీ కలిపి నెలకు లక్ష రూపాయలకు వరకు అవుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఆ ఖర్చులన్నీ పోనూ లాభాలు రావాలంటే అమ్మకాలు భారీగా ఉండాలి. ఏదో ఆశించి టెండర్లు వేశామని.. కానీ అనుకున్న స్థాయిలో అమ్మకాలు లేవని వ్యాపారులు వాపోతున్నారు. అందుకే లాభాలు రాకపోయిన పర్వాలేదు.. కనీసం పెట్టిన పెట్టుబడి వచ్చినా చాలని ఇలాంటి ఆఫర్లు ఇస్తున్నట్టు మద్యం దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు.

## తీన్మార్ మల్లన్న...



కుల గణన సర్వేను తప్పుబట్టారు. ఒక సామాజిక వర్గం బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా చేస్తోందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. గెలుపోటములను నిర్ణయించేది వ్యక్తులు కాదని, ప్రజలని గుర్తించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం పని చేశామన్నారు. భారీ ర్యాలీ నిర్వహించి, అన్ని వర్గాలను మెప్పించి అతనిని గెలిపించుకున్నామని మంత్రి తెలిపారు. తాను జిల్లాకు మంత్రిగా ఉండి పార్టీ నుండి పోటీకి దింపి, అతను ఓడిపోవాలని కోరుకుంటానా? అని ప్రశ్నించారు. బీసీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ మంచి నిర్ణయం తీసుకుందన్నారు. కాంగ్రెస్ బీ ఫారంపై పోటీ చేసి గెలిచిన తీన్మార్ మల్లన్న ఇప్పుడు అదే ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వ్యక్తిగతంగా తనను విమర్శిస్తే పట్టించుకోనని, కానీ ఒక కులాన్ని దూషిస్తే ఏమాత్రం సహించేది లేదని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు ఉన్న ఆస్తులు ఎన్నో చెప్పాలంటే ఓ పుస్తకమే రాయాలని ఎద్దేవా చేశారు. కుల గణన సర్వేలో కవిత మినహా కేసీఆర్ కుటుంబం పాల్గొనలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణనపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. కేంద్రం అంగీకరిస్తే ఫర్వాలేదని, లేకుంటే తమ పార్టీ మాత్రం రిజర్వేషన్లను అమలు చేస్తుందని తెలిపారు.

## స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలనే...



బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై లోక్ సభలో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, జనసేన ఎంపీ బాలశౌరి ప్రశ్నలు లేవనెత్తారు. ఈ మేరకు స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర మంత్రి భూపతి రాజు క్లారిటీ ఇచ్చారు. ప్లాంట్‌ను కాపాడేందుకే రూ. 11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఆమోదించినట్లు ఆయన స్పష్టం చేశారు. సంస్థని రక్షించుకోవాలనే ఆలోచనతోనే కేంద్రం వేల కోట్ల ప్రకటించి ముందడుగు వేసినట్లు చెప్పుకొచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని, మొత్తం అప్పులు, బకాయిలు, రుణాలు సహా రూ. 38,965 కోట్ల నష్టాల్లో సంస్థ ఉందని కేంద్రమంత్రి భూపతిరాజు వెల్లడించారు. ఉద్యోగులకు జీతాలు చెల్లింపులోనూ సంస్థకు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. 2024 సంవత్సరానికి సంబంధించి సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో ఉద్యోగులకు కొద్దిమేర మాత్రమే వేతనాలు చెల్లించినట్లు ఆయన చెప్పారు. 2024 ఏప్రిల్, డిసెంబర్ మధ్య సంస్థ రూ. 12,615 కోట్ల ఆదాయాన్ని ఆర్జించిందని, అయినా రూ. 3,943 కోట్ల నష్టాన్ని చవిచూసిందని కేంద్రమంత్రి వెల్లడించారు. సంస్థ గురించి ఆందోళన చెంది, దాన్ని పరిరక్షించేందుకు ప్రత్యేక ప్యాకేజీతో చర్యలు చేపట్టినట్లు భూపతిరాజు చెప్పుకొచ్చారు.

## సమయం వచ్చినప్పుడు...



మేయర్ ఎన్నికల్లో తమ అభ్యర్థి ఓటమిని ప్రజాస్వామ్య ఓటమిగా రోజా అభివర్ణించారు. ఒక్క ఓటు ఉన్న టీడీపీ కార్పొరేటర్ గెలిచారని వ్యంగ్యం ప్రదర్శించారు. "మేం విప్ జారీ చేశాం... విప్ ధిక్కరించిన మా సభ్యులను రిటర్నింగ్ అధికారి అనర్హులుగా ప్రకటించాలి... కానీ అలా జరగలేదు... తిరుపతి డిప్యూటీ మేయర్ ఉప ఎన్నిక ఎంత ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిందో దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు" అని రోజా విమర్శించారు. తాము ఓడిపోలేదని... వ్యవస్థల ఉదాసీన వైఖరి, అధికార దుర్వినియోగం గెలిచాయని పేర్కొన్నారు. "తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీషను విధి నిర్వహణలో అవమానించారు. లోపల కార్పొరేషన్ సమావేశం జరుగుతుంటే... బయట శిరీష ఆందోళన చేసే పరిస్థితి ఏర్పడడం దేనికి సంకేతం? తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రయాణిస్తున్న బస్సుపై దాడి, నిన్న బస్సులో బయల్దేరిన వైసీపీ కార్పొరేటర్లు నేడు రాకపోవడం, నిన్న మాతో వచ్చి... నేడు మాకు వ్యతిరేకంగా ఓటు వేయడం గతరాత్రి జరిగిన పరిణామాలకు కొనసాగింపు కాదా" అని రోజా ప్రశ్నించారు. స్వామివారితో పాటు ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు సమాధానం చెబుతారని రోజా స్పష్టం చేశారు. చివరిగా ఒకటే చెబుతున్నా.... మేం ఓడి గెలిచాం... వాళ్లు గెలిచి ఓడిపోయారు అంటూ వ్యాఖ్యానించారు.

## ఏపీలో కులగణన సర్వే...

ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్.. ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని వైఎస్ షర్మిల వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. బీజేపీ డైరెక్షన్‌లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇక ఓ వైపు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని లోక్?సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అంటూ బీజేపీ తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఉచ్చులో మీరు పడవద్దంటూ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా వైఎస్ షర్మిల సూచించారు. వెంటనే ఏపీలో సైతం కులగణన సర్వే చేపట్టాలని.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి సూచించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఇదో చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి అని తెలిపారు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు ఉన్నారని.. అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయపరిచిన అంశమని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం ఇదే పరిస్థితి ఉంటుందని తాము నమ్ముతున్నామని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. దేశవ్యాప్తంగా జోడో యాత్ర చేశారు. ఈ సందర్భంగా దేశంలో కుల గణన జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. కుల గణన సర్వే చేపడతామని ఆయన ప్రకటించారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జనవరిలో తెలంగాణ వ్యాప్తంగా కుల గణన సర్వే చేపట్టారు. ఆ సర్వే వివరాలను ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్?లో సైతం కుల గణన సర్వే నిర్వహించాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## తిరుమలలో...

చంద్రోదయం వరకు వివిధ వాహనాలపై స్వామివారిని వేంచేపు చేస్తారు. అత్యంత ప్రధానమైన రథసప్తమి వాహనసేవ సూర్యప్రభవాహనం. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే శ్రీ సూర్య భగవానుడు తన ఉషారేఖలను ఉదయం 6.48 గంటలకు శ్రీవారి పాదాలపై ప్రసరించి అంజలి ఘటించాడు. ఈ వాహనసేవ అపురూప దృశ్యాన్ని తిలకించేందుకు ఉదయాత్పూర్వం నుండి ఎంతో ఆసక్తితో నిరీక్షిస్తున్న వేలాది మంది భక్తిపారవశ్యంతో పులకించారు. భక్తుల గోవిందనామస్మరణ మధ్య స్వామివారి వాహనసేవ వైభవంగా జరిగింది. సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నాడు. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యుని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. ఇంతటి మహాతేజఃపూర్ణమైన సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్యనారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి.

## భద్రాద్రి రామయ్య సన్నిధిలో... ఘనంగా రథసప్తమి వేడుకలు



భద్రాచలం : భద్రాద్రి రామయ్య ఆలయంలో మంగళవారం ఉదయం రథ సప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయంలో తెల్లవారుజామున మూడు గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. ఆలయంలో మూలవరులకు ప్రత్యేక పూజల అనంతరం పట్టు వస్త్రాలతో స్వామివారలను అలంకరింపజేసి సూర్యప్రభ వాహన సేవ జరిపారు. సూర్యోదయం సమయంలో సూర్యప్రభ వాహనంపై తిరువీధుల్లో ఉత్సవమూర్తులను ఊరేగించారు.

## రాష్ట్ర మంత్రి వై సత్య కుమార్ యాదవ్ .....
# ఘన స్వాగతం పలికిన కోలా ఆనంద్



శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 04: శ్రీకాళహస్తి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ , వైద్య, విద్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో కలంకారీ పట్టు వస్త్రంతో సత్కరించి కోలా ఆనంద్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి శ్రీకాళహస్తీశ్వరా స్వామివారి దేవస్థాన శేషవస్త్రం కప్పి, తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. తదుపరి శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ నేతలు, కార్యకర్తలు పుష్పగుచ్చాలుతో మంత్రి గారిని సత్కరించారు. ఈ స్వాగత కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సెక్రటరీ, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ పాటు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్.ఎస్.ఎస్ ను నిషేధించాలి
## ఎన్.ఎస్.యూ.ఐ జాతీయ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం



పీలేరు,చిత్తురు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 04: అన్నమయ్య జిల్లా పీలేరు ఆర్.ఎస్. ఎస్ ను నిషేధించాలి అని ఎన్.ఎస్.యూ.ఐ జాతీయ పిలుపుమేరకు నపీలేరు అంబే ద్కర్ కూడలి నందు ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షు లు మద్దెల.అమృత్ తేజ, ఎన్.ఎస్. యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షు లు సాయి సంపత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాం గ వ్యతిరేక ఆర్.ఎస్.ఎస్ ను నిషేధించా లని డిమాండ్ చేశారు. ఆర్.ఎస్.ఎస్ రాజ్యాంగాన్ని గౌరవించదని కేవలం మన స్ఫూర్తిని ఉన్నతమైనదిగా పరిగణిస్తుందని తెలియజేశారు. దళితులు మరియు వెనుక బడిన వర్గాల హక్కులను నిరాకరించడం అదేవిధంగా మహిళల హక్కులను వ్యతిరే కిస్తూ స్త్రీ వ్యతిరేక విధానాలను ప్రోత్సహి స్తుందని ఎద్దేవాచేశారు. ముస్లింల పై, క్రిస్టియన్ లపై ఆర్.ఎస్.ఎస్ దాడులను ప్రోత్సహించడాన్ని తీవ్రంగా ఎన్.ఎస్. యూ.ఐ గా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. దశాబ్దాలుగా త్రివర్ణ పతాకాన్ని స్వీకరించేం దుకు నిరాకరించిన చరిత్ర ఆర్.ఎస్.ఎస్ ది అని అన్నారు. ప్రభుత్వంలో విద్య పరిపా లన మరియు ఆర్.ఎస్.ఎస్ చొరబాటు దేశ అభివృద్ధి పై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి తక్షణం ఆర్.ఎస్.ఎస్ ను అన్ని సాధించా లని కొద్దిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఎన్.ఎస్.యూ.ఐ ఆధ్వర్యం లో శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడతాము అని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు సాంబ,సాయి,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వృద్ధాశ్రయంలో అన్నదానం



పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 04: అన్నమయ్య జిల్లా పీలేరు లో బాస్ అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్ జన్మ దినం సందర్భంగా భారతీయ అంబే ద్కర్ సేన నాయకులు కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించి పుట్టినరోజు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూలి నాలుగు దశబ్దాలుగా బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ అగ్రకులాల పేద ప్రజల సమస్యలపై అనునిత్యం పోరాడుతూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ బహుజన వర్గాల ప్రజల గుండెల్లో తనదైన శైలిలో చెరగని ముద్ర వేసుకున్నారని వీరు కొనియాడారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ ,ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం అమలయ్యేందుకు ఆయన ఎంతో కృషి చేశారు. ఇప్పటికి కూడా రెండు తెలుగు రాష్ట్రాలలో ఉచిత విద్యుత్ పథకం ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు అమలవుతున్న ఘనత పిటిఎం శివప్రసాద్ పోరాట స్ఫూర్తిగా నిదర్శమని వీరు తెలిపారు. జ్యోతిరావు పూలే, పెరియార్, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గార్ల ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తూ వారి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ కుల నిర్మూలాన్ని నిర్మూలించేందుకు బౌద్ధాన్ని బహుజన ప్రజలకు చేరువయ్యేందుకు మదనపల్లి పట్టణ సమీపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రెండో అది పెద్ద బుద్ధుని విగ్రహాన్ని స్థాపించి సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తున్నారని మీరు అన్నారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ముల్లంగి కృష్ణయ్య, ఆరుమడకల నాగరాజ, వంగమల్ల గురునాథ, కటారి గంగాధర్,పల్లెపోగు హరినాధ, ముల్లంగి గురవయ్య, హరీష్ ,ఎస్సీ నాయకులు గుండ్లూరు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బరి తెగించిన ప్రైవేట్ వర్శిటీలు

గుంటూరు : తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ విద్యా సంస్థల్లో ఒకటైన కేఎల్ యూనివర్శిటీలో నాక్ ఏ ప్లస్ గ్రేడింగ్ కోసం ముడుపులు చెల్లించిన ఘటనలో సీబీఐకు దొరికి పోవడం కలకలం రేపింది. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలో సరిగ్గా అడ్మిషన్లు మొదలయ్యే సమయానికి జరిగిన వ్యవహారం వెనుక ఏమి జరిగిందనేది ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి ఏపీలో ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఒకటైన కేఎల్ఈ తర్వాత కాలంలో డీమ్డ్ వర్శిటీగా ఎదిగింది. విజయవాడకు దగ్గర్లో గుంటూరు జిల్లా వడ్డే శ్వరంలో ఉన్న కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయంలో యూజీసీ న్యాక్ తనిఖీలు గత నెలాఖర్లో జరిగాయి. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ తనిఖీలు నిర్వహించి యూనివర్శిటీకి గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఐదేళ్ల పాటు ఈ గ్రేడింగ్ చెల్లుబాటులో ఉంటుంది.

## జీడి నెల్లూరునియోజకవర్గ కార్యదర్శిగా.....
# గోవిందస్వామి అధ్యక్షురాలుగా జయ కుమారి



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 04: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదం దయ్య పాల్గొని మాట్లాడుతూ మంగళ వారం రోజు నియోజకవర్గంలో ఉన్న కార్మికుల సమస్యపైన వెంటనే స్పందించి పరిష్కరించే దిశగా ఏఐటీయుసీ ముం దుండి సమస్యలు పరిష్కరించే విధంగా నియోజకవర్గం నాయకత్వం పనిచేయాల ని కోరారు. జి.డి. నెల్లూరు నియోజక వర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పని చేయు స్వీపర్లు (ఆయమ్మ)లు,గ్రీన్ అంబా సిడర్ బిల్డింగ్ ఆటోఅంగన్వాడీ ఆశ మధ్యా హ్నం భోజనం కార్మికుల తో పాటు పాఠశా లల్లో సమస్యల పైన,పంచాయతీలో పని చేసే గ్రీన్ అంబాసిడర్ కార్మికులు సమస్యల తో పాటు వేతనాలు పెంచుకునే విధంగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అధ్యక్ష కార్య దర్శులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న సంఘటిత సంగటిత కార్మికుల సమ స్యల పైన నియోజకవర్గంలో ఉన్న పేదల సమస్యల పైన పరిష్కరించే విధంగా పని చేస్తామని అన్నారు. అసంఘటిత రంగాల లో పనిచేయు బిల్డింగ్ కార్మికులకుఏర్పాటు చేసుకున్న సంక్షేమ బోర్డు పునరుద్ధరించి సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను బిల్డింగ్ కార్మికులకు వారి కుటుంబ సంక్షేమానికి ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. నియో జకవర్గంలో ఉన్న ఆటో కార్మికులకు సంక్షే మ బోర్డు ఏర్పాటు చేసి ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంత రం నూతన కమిటీని 21 మందితో ఎన్నుకో వడం జరిగింది. గంగాధర్ నెల్లూరు నియో జకవర్గ కార్యదర్శిగా గోవిందస్వామి అధ్య క్షురాలుగా జయకుమారి గార్లను ఎన్నుకో వడం జరిగింది. వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాధ మ్మ కృష్ణమూర్తి ఆర్గనైజింగ్ సెక్రటరీగా మోహన్ ఉపాధ్యక్షులుగా రాధా తులసి నిర్మల మల్లీశ్వరి సహాయ కార్యదర్శిగా కోకిల చాముండేశ్వరి మురళి మనీ ఇంద్రాణి మంజుల తోపాటు ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

# రథసప్తమి సామూహిక సూర్య నమస్కారం కార్యక్రమం



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 04: శ్రీకాళహస్తి రథసప్తమి సందర్భంగా శ్రీకాళహస్తి వేడామ్ వెళ్ళదారిలో ఉన్న బింగిమలి సురేష్ గార్డెన్స్ లో శివ సాయి యోగా సెంటర్ ఆధ్వర్యంలో రథసప్తమి సామూహిక సూర్య నమస్కారం కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్టర్ సుజాత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్య క్రమంలో అంతర్జాతీయ యోగా మాస్టర్ శ్రీధర్ రెడ్డి, ఎస్పీ జ్యువెలర్స్ అధినేత సాయి చరణ్ చిన్న పెద్ద తేడా లేకుండా యోగ సుమారు అరగంట సూర్య నమ స్కారాలు చేసి ఆరోగ్యంపై భద్రత గురించి అవగాహన కల్పించారు. యోగ మాస్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కాల పరిస్థి తిలో ప్రతి ఒక్కరూ సూర్య నమస్కరం నేర్చుకొని పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని తెలిపారు. ఈ ఒక్క సూర్య నమస్కారం ప్రతి అవయము కదిలి శరీరం ఉత్సాహంగా ఉంటుందని తెలిపారు. అన్నారు. అలాగే యోగ ముద్రాలపై, ఓంకారం పై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండె పోటు పట్ల అప్రమత్తంగా ఉందాం
## : డాక్టర్ విజయలక్ష్మి



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 04: శ్రీకాళహస్తి గుండె పోటు వచ్చినపుడు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి పర్యవేక్షకురాలు డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో మంగళవారం గుండె పోటు లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఛాతి నొప్పి, ఎడమ భుజం లాగడం ఆకస్మిక ఆయాసం, గుండెదడ స్పృహ కోల్పోవడం గుండె పోటు లక్షణాలు అన్నారు. గుండె పోటు వచ్చిన మొదటి గంటలో 108కి ఫోన్ చేస్తే వారు సమీపంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తీసుకెళ్తారన్నారు. వైద్యులు ప్రాథమిక పరీక్షలు నిర్వహించి... మొదటి గంటలోనే 45వేలు విలువ చేసే టెనెక్టెప్లెస్ ఇంజక్షన్ ఉచితంగా అందించి ప్రాణాలు కాపాడాతరని డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. అన్ని సర్వజన ఆస్పత్రుల్లో లేదా ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా గుర్తింపు పొందిన ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆంజియోప్లాస్టీ, బైపాస్ సర్జరీ చికిత్సలు అందుబాటులో ఉంటాయని కూడా ఆమె తెలియచేశారు. గుండె పోటు వచ్చినపుడు మొదటి గంట చాలా కీలకమని ప్రాణాలు కాపాడుకోవడానికి గుండె పోటు బాధితులు ఈ వైద్య సేవలు వినియోగించు కోవాలని డాక్టర్ విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో ఆర్ఎంవో డాక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# సిఎన్ఆర్ కాలేజీలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు



పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 04: అన్నమయ్య జిల్లా పీలేరు లైన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా సిఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు విద్యార్థుల కు క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వ హించడం జరిగినది. ప్రస్తుత సమాజంలో రోజురోజుకీ క్యాన్సర్ ముప్పు పెను ప్రమా దంగా మారినది, దీనికి ముఖ్య కారణం ఆహార అలవాట్లు,చెడు వ్యసనాలు, ప్రస్తు త యువత లైఫ్ స్టైల్ కారణంగా వివిధ రకాల క్యాన్సర్లకు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఏరియా హాస్పి టల్ సూపరెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, మాట్లా డుతూ మార్కెట్లో దొరికే జంక్ ఫుడ్ కార ణంగా కడుపు లోపల అల్సర్ గా మారి, తీవ్ర రూపంలో క్యాన్సర్ ముప్పుగా మారు తున్నది. దీనిని ముఖ్యంగా ప్రస్తుత యువత చాలా అవగాహనతో ఫాస్ట్ ఫుడ్ దూరంగా ఉంచి ఆహార అలవాట్లు మార్చు కొని ఇంటి నుండి అమ్మ చేసి పెట్టే భోజనా న్ని అలవాటు చేసుకుంటే ఎలాంటి ఆరోగ్య సమస్యలు వుండవని తెలిపారు. అలాగే, పీలేరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ మమతా లక్ష్మి మాట్లా డుతూ సర్వైకల్ క్యాన్సర్ గురించి విద్యా ర్థులకు చక్కగా వివరించారు. అలాగే తీసు కోవాల్సిన జాగ్రత్తలు,సర్వైకల్ క్యాన్సర్ గల కారణాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డాక్టర్ శ్వేత రాణి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎన్ని రకాల క్యాన్సర్లు ఉన్నాయి, వాటిని ఎలా డయాగ్నెస్ చేసుకోవాలి, వాటిని ఎలా గుర్తించాలి ప్రస్తుత క్యాన్సర్ చికిత్స ఎలా అందుబాటులో ఉన్నది అనే విషయాలు చాలా కులంకషంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ విద్యార్థులకు ఇవ్వడం జరిగినది. పీలేరు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పామిడి మహేష్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన సదస్సు లు విద్యార్థులకు చేరువైనప్పుడు క్యాన్సర్ మీద పరిపూర్ణ అవగాహన చేసుకున్నప్పుడు వారి కుటుంబ సభ్యులు మరింత మెరుగైన పద్ధతులను ఆచరిస్తారాని భావిస్తున్నాము. దేనిని మరింత విస్తృతంగా విద్యార్థులు ముందుకు తీసుకువెళ్లాలని విన్నవించారు. సిఎన్ఆర్ కళాశాల అధినేత సి.విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇంతటి చక్కని కార్యక్రమం డాక్టర్ల సహకారంతో విద్యార్థుల కు కార్యక్రమం నిర్వహించినందుకు లైన్స్ క్లబ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే క్యాన్సర్ గురించి మాట్లాడుతూ ప్రస్తుతం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్లో క్యాన్సర్ కు ప్రత్యేకంగా నిధులు కేటాయించి ప్రతి జిల్లాలోనూ క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం తదుపరి కార్యక్రమాన్ని చేపడ తావున్నారని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి లావణ్య లయన్స్ క్లబ్ ట్రెజరర్ కె.వి చంగయ్య తలపల పీహెచ్సీ డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ చక్ర హాస్పిటల్ నుండి సందీప్, కళాశాల అధ్యాపక బృందం భువనేశ్వరి అరుణ జానకిరామ్ పి జనార్దన్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల రామానాయుడు ని....
# కలిసిన శాంతిపురం తెలుగుదేశం నేతలు

శాంతిపురం,చిత్తూరుఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి04: రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు ఓ ప్రైవేటు కార్యక్రమానికి మంగళవారం కుప్పం విచ్చేసిన సందర్భంగా కుప్పం ఆర్ అండ్ బి అతిథి గృహంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పీ.ఎస్ మునిరత్నం తో పాటు శాంతిపురం మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు, మండల మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్, కుమార్ నేతలు ఆర్ఎస్ మనీ, నాగరాజు,రమేష్, అనసూయ, సుగుణమ్మ,తదితరులు మంత్రిని కలిసి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.



## 20వ వార్షిక పురస్కర ప్రధాన సభ లో .....
# రామకృష్ణారెడ్డికి ఘన సన్మానం



వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 04: చిత్తూరు జిల్లా, వెదురుకుప్పం మండలం, కాపుమొండివేంగణపల్లి గ్రామానికి చెందిన నలిపి రెడ్డి ఈశ్వర్ రెడ్డి యోగివేమన యూనివర్సిటీ ప్రొఫెసర్, వారి తమ్ముడు అయినటి వంటి రామకృష్ణారెడ్డి చెక్కల భజన గురువు తెలంగాణ ప్రభుత్వబాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో లలిత కాళాభిరామ పింఛము, కీ.శే.శ్రీ గొల్ల పల్లి రామయ్య & శ్రీ మతి పిచ్చమ్మ జ్ఞాపకార్థం తో నలిపి రెడ్డి రామకృష్ణారెడ్డి గారికి హైదరాబాద్ లో జరిగినటివంటి 20వ వార్షిక పురస్కర ప్రధాన సభ లో ఆయనను సన్మానిచడం జరిగింది.

## పిఇఎస్ ఆసుపత్రి నందు.....
# క్యాన్సర్ అవగాహన కార్యక్రమం



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 04: కుప్పం పిఇఎస్ ఆసుపత్రి నందు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవము పురస్కరించుకొని క్యాన్సర్ అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఇ ఎస్ నర్సింగ్ కళాశాల ఎస్ ఎన్ ఎ, ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులచే స్టాల్స్ ఏర్పాటు చేసి, ప్రజలకు అవగాహన కల్పించారు. క్యాన్సర్ వ్యాధి చికిత్సలు కోలుకునే అవకాశాల గురుంచి, మనలో ఎన్నో అపోహలు భయాలు ఉన్నాయని, అత్యాధునికమైన కొత్త చికిత్సా విధానాలు అందుబాటులో వున్నా అనేక రూపాల్లో క్యాన్సర్ విజృంభిస్తూనే ఉందని, అలాగే క్యాన్సర్ వయసు పైబడిన వారికే కాకుండా వయసుతో నిమిత్తం లేకుండా అనేకమంది బాధపడుతున్నారని, కొన్ని వంశపారంపర్యంగా సంక్రమిస్తుందనని తెలియజేసారు. అలాగే అకారణంగా బరువుతగ్గడం, ఆకలి మందలించడం, అకస్మాత్తుగా జీవనశైలిలో రుగ్మతలు కలగడం, రోగనిరోధక శక్తీ మందగించడం వంటి లక్షణాలు వున్నపుడు వైద్యులను సంప్రదించాలని తెలియజేసారు. రేడియోథెరపీ చికిత్సల ద్వారా వ్యాధి తీవ్రతను అదుపుచేయవచ్చునని తెలియజేసారు. సమాజంలో ప్రతి వ్యక్తి క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా? ర్యాలీ సుబ్బా రావు, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా? అభిరామి, వైస్ ప్రిన్సిపాల్ డా ll డానియల్ అరుణ్ కుమార్, వైజర్ శ్రీదేవి, కో-ఆర్డినేటర్ మిస్టర్ మెల్విన్ డేవిడ్, ఆర్గనైజర్ సుమితాదేవి, నర్సింగ్ కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆధునిక సాంకేతికతను పెంపొందించుకుని.....
# తమ లక్ష్యాలను సాధించాలి
### – కె ఈ సి వైస్ చైర్మన్ డా సునీల్ రాజ్

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 04: కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో ఈ సి ఈ విభాగం ఆద్వర్యం తో కె ఈ సి టెక్నికల్ ఫస్ట్ - 2025 ను అడ్వాన్స్ మైక్రోవేవ్, కాగ్నిటివ్ రేడియో ల్యాబ్ నందు నిర్వహించారు. సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఏఐ ఎంఎల్, డాటాసైన్స్, విభాగాల నుంచి బీటెక్ విద్యార్థులు పాల్గొని ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా. సునీల్ రాజ్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రాజెక్ట్ ఎక్సపోను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతికతను పెంపొందించుకుని తమ లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థుల లక్ష్యా సాధనకు ఈ ప్రాజెక్ట్ ఎక్సపో ఒక వేదిక అని అన్నారు. ప్రాజెక్ట్ ఎక్సపోలతో విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసి నూతన టెక్నాలజీ తెలుసుకొనే అవకాశం కలుగుతుందన్నారు. ప్రస్తుతం ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సు టెక్నాలజీని వివిధ ఇంజనీరింగ్ టెక్నాలజీలలో ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించారు. విద్యార్థులు తమ మాడ్యూల్స్ ను ఉత్పత్తిగా మార్చడానికి, భవిష్యత్తులో పేటెంట్ ఫైల్ చేసే విదంగా పరిశోధన చేయలన్నారు. ఈ సందర్భంగ స్త్రీల భద్రత, సౌరశక్తి, బ్యాటరీ టెక్నాలజీ, హెూమ్ ఆటోమిషన్, డ్రోన్ టెక్నాలజీ, రాడార్లకు సంబంధించి మొత్తం 28 బృందాలు (80 మంది విద్యార్థులు) వారి వినూత్న ప్రాజెక్ట్ మాడ్యూల్స్, చార్టతో ప్రదర్శించారు. ఈ ప్రాజెక్ట్ ఎక్సపోను కుప్పం జూనియర్ కళాశాల, ఎంఎఫ్సీ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నడుమూరు మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు 560 మందికి పైగా సందర్శించి లబ్ది పొందారు. ఈ సందర్భంగ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సుధాకర బాబు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. భాస్కరన్, భవిష్యత్ సమాజ నిర్మాణానికి ప్రాజెక్ట్ ఎక్సపోల వల్లా కలిగే ప్రయోజనాలు, సంభావ్యతను విద్యార్థులకు వివరించారు. ఆర్ అండ్ డి డైరెక్టర్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ జి.ఎన్. కోదండ రామయ్య ఇంజనీరింగ్, సైన్స్, టెక్నాలజీ, మేనేజ్మెంట్ రంగంలో విద్యార్థుల ఆవిష్కరణలు, పరిశోధనలను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం జరపడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్లు డా. కె. రసదురై, డా శేఖర్ నిర్వహించారు. డా P.అజయ్ కుమార్ రెడ్డి, డా జ్ఞానమూర్తి, డా. నవీన్ కుమార్, డా. సంతోష్, డా. సతీష్ జ్యూరీ సభ్యులుగా వ్యవహరించారు. పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాయలసీమ చుట్టూ... రాజకీయాలు

కడప : కూటమి పవర్‌లోకి వచ్చినప్పటి నుంచి రాయలసీమ మీద స్పెషల్ ఫోకస్ పెట్టిన జనసేనాని..వచ్చే ఎన్నికల నాటికి ఆ నాలుగు జిల్లాలను తన సైన్యంగా మార్చుకునే వ్యూహం అమలు చేస్తున్నారు. అందుకోసం జగన్ కంచుకోట రాయలసీమ మీద నజర్ పెట్టిన సేనాని..పుంగునూరు నుంచి జంగ్ సైరన్ ఊదారు.పవన్ అల్టిమేట్ పొలిటికల్ టార్గెట్ జగన్‌ను కొట్టడం. ఎన్నికలకు ముందు అధః పాతాళానికి తొక్కుతామని చెప్పి మరీ..వైసీపీని 11సీట్లకే పరిమితం చేసిన పవన్..ఇప్పుడు రాయలసీమ జిల్లాలో వైసీపీ తిరిగి కోలుకోకుండా ప్లాన్ చేస్తున్నారు. అందుకోసం వైసీపీకి, జగన్‌కు పెద్ద అండగా ఉండే పెద్దిరెడ్డిని టార్గెట్ చేశారు. పుంగునూరు నుంచి పోరు శంఖారావం పూరించారు. జగన్ తర్వాత వైసీపీలో అతిపెద్ద లీడర్‌గా చెప్పుకునే పెద్దిరెడ్డి ఇలాఖ పుంగనూరులో జనసేన భారీ బహిరంగ సభ నిర్వహించింది.అంతేకాదు పెద్దిరెడ్డికి స్ట్రాంగ్ వార్నింగే ఇచ్చారు జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు. పెద్దిరెడ్డి ఎవరెవరి ఆస్తులు కబ్జా చేశారో అన్నీ బయటికి తీస్తామన్న ఆయన..సమయం వచ్చినప్పుడు పెద్దిరెడ్డి, జగన్, ద్వారంపూడితో సహా ఎవరినీ వదలిపెట్టేది లేదంటూ హెచ్చరించారు. పైగా అవకాశం దొరికినప్పుడల్లా పుంగనూరుకు వస్తానంటూ క్యాడర్, లీడర్లకు భరోసా ఇచ్చారు నాగబాబు.తమ రాజకీయ వ్యూహంతో వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయి టీడీపీ, జనసేన. ఇప్పటికే అవినీతి కేసుల ద్వారా ఆ పార్టీ నేతలపై ఒత్తిడి పెంచగా, మరోవైపు రాజకీయంగా వైసీపీని మరింత ఇబ్బందుల్లోకి నెట్టేలా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారట. అటవీ భూములను ఆక్రమించారంటూ పెద్దిరెడ్డిపై ఇప్పటికే విచారణ స్టార్ట్ అయింది. ఇక కడపలో మహానాడు నిర్వహిస్తామని టీడీపీ ప్రకటించిన మరునాడే..అదే ప్రాంతంలోని పుంగనూరులో జనసేన సభ నిర్వహించడం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది.రాయలసీమలో వైసీపీకి గతంలో గట్టి పట్టు ఉండేది. టీడీపీని స్థాపించి నలభై ఏళ్లు అవుతున్నా, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలకు మూడు జిల్లాల్లో టీడీపీయేతర పార్టీలకే బలం ఎక్కువగా ఉండేది. ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లా మినహాయిస్తే కడప, కర్నూలు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల్లో టీడీపీకి చెప్పుకోదగ్గ స్థాయిలో సీట్లు ఎప్పుడూ రాలేదు.మొన్నటి ఎన్నికల్లో వైసీపీపై తీవ్ర వ్యతిరేకత రావడంతో రాయలసీమలో కూటమి సునామీ రేపింది. ఉమ్మడి అనంతపురం జిల్లాను క్లీన్ స్వీప్ చేయగా, కడపలో పది సీట్లకు ఏడు చోట్ల గెలిచింది. చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో 12 సీట్లు స్వాధీనం చేసుకుంది. రాయలసీమలో ఇన్ని సీట్లు టీడీపీ ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ రాలేదు. దాంతో ఇప్పుడున్న బలాన్ని సుస్థిరం చేసుకోవాలని టీడీపీ ప్రణాళిక రచిస్తోంది. ఇదే సమయంలో అధికార బలంతో రాయలసీమలోనూ జనసేన విస్తరణకు ప్లాన్ రెడీ అయింది.టీడీపీ రాయలసీమ మీద ఫోకస్ పెట్టినా..ఇంత దూకుడుగా వెళ్లడం లేదు. పవన్ మాత్రం అందుకు భిన్నంగా బిహేవ్ చేస్తున్నారు. రాయలసీమ జిల్లాల్లో ఏ ఇష్యూ జరిగిన ఇట్టే వాలిపోతున్నారు. ఎంపీడీవో మీద అటాక్ వ్యవహారంపై సీరియస్ అయినా పవన్.. ఏకంగా ఫీల్డ్ విజిట్‌కు వెళ్లి జగన్‌కు వార్నింగ్ ఇచ్చి వచ్చారు. రాయలసీమ మీ జాగీరు ఏం కాదు..గూండాగిరి చేస్తామంటే ఊరుకునేది లేదంటూ ఓపెన్‌గానే స్టేట్‌మెంట్ ఇచ్చారు.అవసరమైతే కడపలోనే క్యాంప్ ఆఫీస్ పెడుతానంటూ ప్రకటించారు. దీన్ని బట్టే రాయలసీమ మీద పవన్ ఎంత కాన్సంట్రేట్ చేశారో అర్థం చేసుకోవచ్చు. అమరావతిలో కూర్చొనో , మీడియా ముందు కాకుండా..డైరెక్టుగా ఫేస్ టు ఫేస్ పాలిటిక్స్ చేస్తున్నారు సేనాని. అందుకే ఇప్పుడు డైరెక్టుగా వైసీపీ కీలక నేతలు అని చెప్పుకునే లీడర్ల నియోజకవర్గాల్లో సభలతో హోరెత్తిస్తున్నారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సొంత జిల్లాపై టీడీపీ ఫోకస్ చేయగా, ఆ పార్టీకి చెందిన మరో ముఖ్యనేత పెద్దిరెడ్డిపై జనసేన యుద్ధం ప్రకటించినట్లు కనిపిస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమలో పెద్దిరెడ్డి హవా నడిచింది. ఆయన సొంత నియోజకవర్గంలో వైసీపీ తప్ప మరో జెండా ఎగరడం అంత ఈజీ కాదన్న టాక్ ఉంది. అలాంటి చోట జనసేన భారీ బహిరంగ సభ నిర్వహించడం..అదే వేదిక మీద పెద్దిరెడ్డి టార్గెట్‌గా నాగబాబు చేసిన కామెంట్స్ మరింత కాక రేపుతున్నాయి.పెద్దిరెడ్డే కాదు ఏ పిచ్చి రెడ్డి వచ్చినా భయపడం..అంటూ స్ట్రాంగ్ వాయిస్ వినిపించారు నాగబాబు. దీంతో జనసేన పెద్ద ప్లానే చేసిందన్న చర్చ జరుగుతోంది. పెద్దిరెడ్డి పేరు ప్రస్తావిస్తూ డైరెక్టుగా వార్నింగ్ ఇచ్చారంటే..జనసేన జగన్ టార్గెట్‌గానే పావులు కదుపుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాయలసీమలో జనసేన వ్యూహాలు ఫలిస్తాయా.? పెద్దిరెడ్డి, జగన్ లాంటి నేతలను కూడా ఓడించగలుగుతారా అనేది వేచి చూడాలి మరి.

## శాతం ఓటింగ్ షేర్‌పై ధీమా

కర్నూలు : వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గ్రౌండ్ రియాలిటీ పై ఇంకా అర్థమయినట్లు కనిపించడం లేదు. ఎందుకంటే ఆయన తన ఓటమిని సీరియస్ గా తీసుకోవడం లేదు. తనకు 40 శాతం ఓట్లు వచ్చాయని ధీమాగా ఉన్నారు. ఎన్నికలకు కొద్ది రోజులు ముందు పార్టీని యాక్టివ్ చేస్తే సరిపోతుందని ఆయన భావిస్తున్నట్లుంది. అందుకే పెద్దగా వైసీపీలో జరుగుతున్నపరిణామాలను ఆయన సీరియస్ గా తీసుకోవడం లేదు. అందివచ్చే ప్రతి అవకాశాన్ని మలచుకునే ప్రయత్నమూ చేయడం లేదు. టైమ్ అదే కలసి వస్తుందిలే అని గట్టిగా జగన్ భావిస్తున్నట్లుంది. అందుకే పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయం వైసీపీ నేతల్లో కూడా వ్యక్తమవుతుంది.గత ఎన్నికల్లో తన నుంచి వెళ్లిపోయిన వర్గాలను తిరిగి చేర్చుకునే ప్రయత్నం ఈ ఏడు నెలల్లో జగన్ చేసినట్లు కనిపించడం లేదు. ఎందుకంటే ఆయన నాలుగు గోడల మధ్య మన ప్రభుత్వం మళ్లీ వస్తుందని చెప్పి ఆత్మానందం పొందుతున్నారు తప్పించి అంతకు మించిన మానవ ప్రయత్నం ఏదీ చేయడం లేదని పార్టీ నేతలే బహిరంగంగా చెబుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులంటూ నినదించిన జగన్ మూడు ప్రాంతాలకు న్యాయం చేస్తానని ప్రకటించారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇటు ఉత్తరాంధ్రలో గాని, అటు రాయలసీమలో గాని ఆయన పర్యటించింది లేదు. ప్రధానంగా రాయలసీమలోని కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఇంత వరకూ ఏడు నెలల కాలంలో పర్యటించలేదు. అటు వైపు చూడకుండా... ఇక ఉత్తరాంధ్ర జిల్లాల వైపు కూడా ఆయన చూడలేదు. ఇలాగయితే ఎలా అని అనేక మంది వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నా వస్తున్నా అంటూ కాలయాపన చేస్తూ టైం గడిపేస్తున్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి అనేక మంది నేతలు పార్టీని వీడి వెళ్లారు. తాను అధికారంలో ఉన్నప్పుడు ఆ ప్రాంతాలకు తాను ఏంచేసిందీ చెప్పే ప్రయత్నం చేయలేకపోతే ఇక నేతల్లోనైనా ఎలా విశ్వాసం ఉంటుందని భావిస్తున్నారు. నేతలు కూడా డల్ గానే ఉన్నారు. ఉదాహరణకు ముద్రగడ పద్మనాభం వంటి నేతల ఇంటిపై దాడికి ప్రయత్నం జరిగితే కనీసం అక్కడకు వెళ్లి పలకరించే ప్రయత్నం కూడా జగన్ చేయకపోవడాన్ని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఫోన్ లోనే పలకరించడాన్ని కూడా తప్పు పడుతున్నారు. గతంలో మాదిరిగానే ఉంటే ఓటర్లు తమ వద్దకు నడుచుకుని రావడం కలలో కూడా జరగదని చెబుతున్నారు. అయినా జగన్ మాత్రం వెయిట్ చేస్తున్నారు. ఎందుకో తెలియదు కానీ. అధికారంలోకి వస్తే తన కారణంగానేనని చెప్పుకునే వైసీపీ చీఫ్ ఓటమికి మాత్రం వేర్వేరు కారణాలు వెతుక్కోవడం కూడా లీడర్లకు నచ్చడం లేదు. జగన్ లోనే లోపం ఉందన్నది అందరికీ తెలిసిందే.

# మొరాయిస్తున్న మన మిత్ర




విజయవాడ : బటన్ నొక్కితే పౌర సేవలు అందిస్తానని యువగళం పాదయాత్రలో ప్రజలకు హామీ ఇచ్చానని దానిని నెరవేర్చేందుకు వాట్సాప్‌లోనే పౌర సేవల్ని అందించేందుకు మెటాతో వాట్సాప్ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కోసం మెటాతో పలు మార్లు చర్చలు జరిపామని, అక్టోబర్ 23, 24న ఒప్పందం చేసుకుని డిసెంబర్ నెలకల్లా సేవల్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, నెల రోజులు ఆలస్యంగా వాట్సాప్ సేవల్ని ప్రారంభిస్తున్నట్టు లోకేష్ చెప్పారు.మొదటి విడతలో 161 సేవలు, రెండో విడతలో 360రకాల సేవల్ని వాట్సాప్‌లోనే అందిస్తామని చెప్పారు. సర్టిఫికెట్ల మీద క్యూ ఆర్ కోడ్‌లతో జారీ చేస్తామని, వాటిని స్కాన్ చేస్తే వాటి వివరాలు ఏపీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రత్యక్షం అవుతాయని, నకిలీ పత్రాలను సృష్టించే అవకాశం ఉండదని లోకేష్ వివరించారు. రెవిన్యూ, మునిసిపల్, ఎండోమెంట్ సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు. టీటీడీ మినహా అన్ని దేవాల యాల సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు.ఆర్టీసీ సేవలు కావాలంటే ఏఐ బోట్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. పాదయాత్రలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు ఎదురయ్యే చెడు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ,ప్రజలకు సౌకర్యవంతంగా ప్రభుత్వ సేవలను అందుకునేలా వాట్సాప్ సాయంతో సర్టిఫికెట్లను అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టు లోకేష్ చెప్పారు.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో అన్ని రకాల ప్రభుత్వ సేవల్ని వాట్సాప్‌లోనే అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

**తొలిరోజే వాట్సాప్ పేజీ క్రాష్? :** మనమిత్ర పేజీని ప్రారంభించిన వెంటనే పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన లభించింది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా వాట్సాప్‌లోనే అన్ని రకాల సేవల్ని పొందవచ్చని ప్రకటించారు. గతవారం మనమిత్రను ప్రారంభించక ముందు కొంత స్పందించినా ఆ తర్వాత అది మొరాయించింది. పెద్ద ఎత్తున ప్రజలు రకరకాల సేవల కోసం ప్రయత్నించడంతో రద్దీ పెరిగినట్టు చెప్పారు. ఆ తర్వాత నాలుగైదు రోజులు గడిచినా పరిస్థితిలో మార్పు లేదు.వాట్సాప్ ద్వారా పౌర సేవల్ని రాష్ట్ర ప్రభుత్వం గత వారం లాంఛనంగా ప్రారంభించింది. దీనికోసం 95523 00009 నంబరు సేవ్ చేసుకుని వాట్సాప్‌లో ఆ నంబరులో కావాల్సిన సేవలు పొందవచ్చు. ఊతి అని మెసేజ్ చేయగానే సేవల జాబితా ప్రత్యక్షం అవుతుంది.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ మనమిత్ర ద్వారా నేరుగా ప్రజలకు అందిస్తారు. ఇందులో దేవాలయ సేవల బుకింగ్, ప్రజాఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడం, ఏపీఎస్ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, విద్యుత్ బిల్లుల చెల్లింపు, సిఎంఆర్ఎఫ్ సేవలు, రెవిన్యూ, హెల్త్, పోలీస్ శాఖల సేవలు ఉంటాయి. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో లబించే సేవల్ని వాట్సాప్‌లోనే బుక్ చేసుకోవచ్చు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్ ద్వారా చేసిన ఫిర్యాదుల స్థితిని మనమిత్ర వాట్సాప్ పేజీలో తెలుసుకోవచ్చు. ఏపీఎస్ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, రద్దు సేవల్ని పొందవచ్చు.ఏపీలోని మూడు టెలికం డిస్కమ్‌లకు సంబంధించిన విద్యుత్ బిల్లులలను చెల్లించవచ్చు. ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుల స్థితిని తెలుసుకోవచ్చు. సిడిఎంఏ సేవల్ని మనమిత్రలో పొందవచ్చు. రెవిన్యూ శాఖ ద్వా?రా అందించే పలు రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందే అవకాశం ఉంటుంది. ఆరోగ్య శ్రీ సేవలకు సంబంధించిన సేవల్ని కూడా వాట్సాప్‌లోనే పొందవచ్చు. పోలీస్ శాఖ అందించే వివిధ రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందవచ్చని ప్రకటించారు.ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండానే వాట్సాప్‌లోనే కావాల్సిన సేవలు లభిస్తాయని చెప్పారు. వాట్సాప్‌కు ఫిర్యాదు కూడా చేయాల్సిన పని లేకుండా సేవలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వాట్సాప్ సేవల్ని ప్రారంభించిన తొలినాళ్లలో సాంకేతిక సమస్యలు ఎదురవుతాయని వాటిని అధిగమిస్తామని ప్రభుత్వం వివరించారు. మెటా పూర్తి ఉచితంగా ఏపీలో గవర్నెన్స్‌లో భాగస్వామ్యం వహిస్తోందని, ఇందుకోసం ప్రభుత్వ పర్యవేక్షణలో ఏపీలోనే సొంతంగా మెటా సర్వర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.మనమిత్రను ప్రారంభించిన తొలినాళ్లలోనే మెటా సేవల్లో అంతరాయం కలగడంతో ప్రజల్లో అనాసక్తత నెలకొంది. జనన, మరణ ధృవీకరణలు వాట్సాప్‌లోనే వస్తాయని ప్రకటించారు. ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన ఏ సేవల్ని ఎంచుకున్నా తిరిగి మెయిన్ మెనూకు వెళ్లిపోవడం, స్పందన లేకుండా ఉండిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. వీలైనంత త్వరా వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

# అసెంబ్లీకి వెళ్లకపోతే వేటేనా...?

విజయవాడ : వైసీపీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీకి రాకపోతే అనర్హతా వేటు పడుతుందని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అరవై రోజుల పాటు అసెంబ్లీకి హాజరు కాకపోతే అనర్హతా వేటు ఆటోమేటిక్ గా పడుతుందని.. పులివెందులకు ఉపఎన్నికలు వస్తాయన్నారు. అయితే ఇక్కడ ఓ నిబంధన వర్తిస్తుందని ఆయన చెప్పారు. ముందుగా స్పీకర్ అనుమతి తీసుకుని గైర్హాజరు కావొచ్చు. ఎలాంటి అనుమతి లేకుండా సమాచారం లేకుండా మాత్రం అసెంబ్లీకి వెళ్లకపోతే సభ్యులపై అనర్హతా వేటు వేయవచ్చునని ఆయన ప్రకటించారు.వైఎస్ జగన్ లండన్ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తరవాత ఆయన తన వ్యూహం మార్చుకున్నారని అసెంబ్లీకి హాజరయ్యే అవకాశం ఉందని వైసీపీ సోషల్ మీడియా ప్రచారం చేస్తోంది. ఆయన రావాలని తన వాదన వినిపించుకోవాలని రఘురామ అంటున్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి మాత్రమే అసెంబ్లీకి వెళ్లారు. ఆ తర్వాత వెళ్లలేదు. ఆయన పార్టీ ఎమ్మెల్యేలను పంపడం లేదు. దాంతో అసెంబ్లీకి వెళ్లని ఎమ్మెల్యేలుగా వారు విమర్శలు ఎదుర్కొంటున్నారు. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా వేధిస్తున్నారని జగన్ అంటున్నారు. తాను తప్ప మరో పార్టీ ప్రతిపక్షంగా లేదని అలాంటప్పుడు తాను ప్రతిపక్షం కాకుండా మరేమిటని ప్రశ్నిస్తున్నారు. అయితే ప్రతిపక్షం కాదని ఎవరన్నారని..ప్రధాన ప్రతిపక్షం హోదా మాత్రం ప్రజలు ఇవ్వలేదని టీడీపీ నేతలంటున్నారు. జగన్ అసెంబ్లీకి హాజరవుతారని.. వైసీపీ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. ఈ నెలలోనే ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. జగన్ లండన్ నుంచి వచ్చినప్పటి నుంచి ఈ ప్రచారం ఊపందుకుంది. తాజాగా ఆయన విజయవాడకు వచ్చారు. ఈ అంశంపై ఎమ్మెల్యేలకు ఏమైనా క్లారిటీ ఇస్తారో లేదో చూడాల్సి ఉంది. వైసీపీ సోషల్ మీడియా మాత్రం ప్రచారం చేస్తోంది. ఒక వేళ అనర్హతా వేటు వేస్తే ఉపఎన్నికలు వస్తాయి. ఉపఎన్నికల్లో పులివెందుల సీటు కోసం కూడా పోరాడాల్సి వస్తుంది. ఇప్పటికే అక్కడ నీటి సంఘం ఎన్నికల్లో కూడా పోటీ చేయలేకపోయారు. ఇది చాలా రిస్క్ అవుతుందని అనుకుంటున్నారు. జగన్ రిస్క్ లేకుండా ఒకటి, రెండు రోజుల్లో సభకు హాజరై ఆ తర్వాత మరో రెండు, మూడు సెషన్లు రాకుండా ఉండవచ్చని చెబుతున్నారు.అయితే హోదా ఇచ్చే వరకూ అసెంబ్లీకి కి వచ్చేది లేదని జగన్ ప్రకటించారు. హోదా ఇవ్వకపోవడం అధికార కూటమి తప్పని తనను అవమానిస్తున్నారని..అంటున్నారు. ఇప్పుడు అనర్హతా వేటు భయంతో అసెంబ్లీకి వెళ్తే ఎగతాళి చేస్తారని.. అనర్హతా వేటు వేసినా సరే అసెంబ్లీకి వెళ్లేది లేదని ఆయన పట్టుబట్టే అవకాశం ఉందంటున్నారు. అసెంబ్లీకి వెళ్లడం లేదని అందరిపై అనర్హతావేటు వేస్తే అదో దేశవ్యాప్త చర్చ అవుతుందని అలాంటిది జరగాలని ఆయన కోరుకుంటారని అంటున్నారు.

## కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ..... క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం




కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 04: క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండండి మారుతున్న జీవన పరిస్థితులు, ఆహారపు అలవాట్ల నేపథ్యంలో ప్రతి ఒక్కరు క్యాన్సర్ పైన అవగాహన కలిగి ఉండాలని కుప్పం ప్రభుత్వ



డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి నారాయణమూర్తి విద్యార్థులకు సూచించా రు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని మంగళ వారం కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రాథమిక స్థా యిలోనే గుర్తించి సరైన చికిత్సను తీసు కుంటే క్యాన్సర్ ను నయం చేసుకోవచ్చని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ ప్రదీప్కు మార్ మాట్లాడుతూ... 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రోగ్రాం కోఆ ర్డినేటర్ డా. చంద్రబాబు మాట్లాడుతూ... క్యాన్సర్ కు కారకాలైన ప్లాస్టిక్ ను, రసాయ నాలను నివారించాలని తెలియజేశారు. జువాలజీ అధ్యాపకులు డా.సుదర్శనం క్యాన్సర్ లోని రకాలు,నివారణ పద్ధతులు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.గణేష్, డా.అపర్ణాదేవి,రవిశంకర్,సోమశేఖర్, వెన్నెల విద్యార్థులు పాల్గొన్నారు.

## శివన్న జన్మదినని అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న..... భారతీయ అంబేద్కర్ సేన నాయకులు....

### కేకు కటింగులతో పండుగ వాతావర్ణంతో జరుపుకున్న భారతీయ అంబేద్కర్ సేనులు...



శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 04: భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కన్వీనర్ యు గణపతి సూచనల మేరకు, చిత్తూరు జిల్లా భారతీయ అంబేద్కర్ సేన కన్వీనర్ బాలకృష్ణ సలహాల మేరకు,కుప్పం నియో జకవర్గం ఇంచార్జ్ మహేష్ చొరవతో... కుప్పం నియోజకవర్గం శాంతిపురం అంబే ద్కర్ సర్కిల్ నందు బాస్ చిత్తూరు జిల్లా నాయకులు శంకర్, నియోజకవర్గ నాయకు లు జై చంద్ర ఆధ్వర్యంలో భారతీయ అంబే ద్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ పిటియం శివప్రసాద్ జన్మదినాన్ని జరు పుకున్నారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి బాస్ నాయకులు మాట్లాడుతూ, శివన్న నాయకత్వంలో పనిచేయడం ఎంతో సంతో షదాయకమైనటువంటి విషయమని, తన జీవిత ప్రస్థానంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎల్లవేళలా కృషి చేశారని చెప్పుకొచ్చారు.బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చెప్పినట్టుగా కులం పునాదుల మీద ఒక జాతిని గాని నీతిని గాని నిర్మాణం చేయలేమాని, కుల నిర్మూలన జరగాలని ఏదైతే ఆయన కోరుకున్నారో ఆశయా సాధన కోసం నిస్వార్ధంగా ఈ పనిచేస్తు న్నారని అన్నారు.సామాజిక ఆర్థిక రాజ కీయ హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి పీ టీయం శివప్రసాద్ గారి నాయక త్వాన్ని బలపరచడం కోసం కష్టప డుతున్నామని, భవిష్యత్తులో కూడా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లొ బాస్ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ గారి అభిమానులు పాల్గొన్నారు.

# టచ్ చేసి చూడు.. కూటమికి వైసీపీ సవాల్...

తిరుపతి : ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీసీ నాయకుల్లో రోజు రోజుకు ధీమా పెరుగుతుందంట. తమ మీద అరోపణలు చేస్తున్న కూటమి నేతలకు కనీసం కేసులు పెట్టే ధైర్యం లేదని, అనేక అంశాలకు సంబంధించి కొనసాగుతున్న దర్యాప్తులు నత్తనడకన సాగుతుండటంతో.. తమను టచ్ చేసే ధైర్యం కూడా వారికి లేదని అంటున్నారంట. వైసీపీ వారిపై టీటీడీ అక్రమాలు, మైనింగ్ దందాలు, ఫైల్స్ దగ్ధం, భూ అక్రమణలతో పాటు అనేక అక్రమాలకు సంబంధించి ప్రభుత్వం ఆరంభంలో చూపించిన ఇంట్రస్ట్ తర్వాత చూపించడం లేదు. వాటి దర్యాప్తు పురోగతని కూడా పట్టించుకోవడం లేదు. దాంతో పదేళ్లైనా దర్యాప్తు కొన సాగుతూనే ఉంటుందని సెటైర్లు వినిపిస్తున్నాయి. ఆ ధీమాతోనే అరు నెలలుగా కేసుల భయంతో సైలెంట్ గా ఉన్న వారు ఎదురు దాడి ప్రారంభించారంటున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు తిరుమలలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ టీటీడీలో అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటానని ప్రకటించారు. ఆ దిశగా చర్యలు తీసుకుని..విజిలెన్స్ విచారణకు అదేశించారు. విజిలెన్స్ కూడా గత ఏడు నెలలుగా విచారణ చేస్తుంది. అయితే ఆ విచారణలో ఏం జరుగుతుందో ఎవరికీ అంతుపట్టడం లేదు. విచారణ నివేదిక ఎప్పుడు వస్తుందో ?దోషులు ఎవరో తేల్చడం లేదు. ఇంజనీరింగ్ విభాగంలో అక్రమాలు, శ్రీవాణి నిధులు పక్కదారి, లడ్డూ నాణ్యత లోపాలు, గదుల అక్రమాలు, ప్రమోషన్లలో దందా, కొనుగోళ్లలో అక్రమాలు ఇలా అనేక విషయాలపై విచారణ సాగుతూ నే ఉంది. అయితే ఇప్పటి వరకు గతంలో టీటీడీ ఉన్నతాధికారులుగా పనిచేసిన వారితో పాటు అప్పటి పాలక మండలిని ప్రశ్నించడం అటుంచి.. కనీసం నోటీసు కూడా ఇవ్వని పరిస్థితి.తర్వాత కొన్ని రోజులకే టీటీడీకి ప్రసాదం తయారీ కోసం సప్లై చేసిన నెయ్యిలో కల్తీ జరిగిందనే వాస్తావాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా బయటపెట్టారు. దానిపై విచారణకు ఏపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడం. తర్వాత సుప్రీం కోర్టు ఏంటర్ అయి సీబీఐతో కలిసి జాయింట్ సిట్ ఏర్పాటు చకచకా జరిగిపోయాయి. వారం రోజుల పాటు సిట్ హాడావుడి కనిపించింది. ఆ విచారణనివేదిక ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి.ప్రస్తుతం సిట్ దర్యాప్తు కొనసాగుతుందని అంటున్నారు. ఎప్పుడు పూర్తవుతుందో? దోషులెవ్వరో? కొనుగోలుకు సిఫార్సు చేసిన వారు ఎవరు? పాలక మండలి పాత్ర ఎంత? అప్పటి టీటీడీ చైర్మన్ ప్రమేయం? వీటిన్నటిపై సిట్ ఏం నిజం నిగ్గు తేల్చిందో తెలియదు. మొత్తం మీద కల్తీ నెయ్యిపై దర్యాప్తు పూర్తయ్యే లోగా పుణ్యకాలం కాస్తా గడిచిపోతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో కీలక ఫైల్స్ దగ్ధం అయిన తర్వాత కుట్ర కోణం బయటపడింది. డీజీపీతో పాటు సిఐడి చీఫ్, రెవెన్యూ ప్రిన్సిపుల్ సెక్రటరీ సిసోడియా మదనపల్లి వచ్చారు. కేసులో కుట్ర కోణం ఉందని నిర్ధారించారు. కర్నూలు డిఐజి వచ్చి కేసు దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. అప్పుడు సిసోడియా ఇచ్చిన పిలుపునకు బాధితులంతా బయటకు వచ్చారు. వేలాది మంది తమ భూములను పెద్దిరెడ్డి అండ్ టీమ్ ఎలా కబ్జా చేసిందో బయటపెట్టారు. ఆన్నతాధికారులు అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు.అనేక మంది తమ పూర్వీకులనుంచి వచ్చిన అస్తులు ఏవిధంగా అన్యాక్రాంతం అయ్యాయో మొర పెట్టుకున్నారు. వేలాది ఎకరాలు కబ్జాకు గురి అయినట్లు వెల్లడై యావత్తు రాష్ట్రం ఆశ్చర్యపోయింది. ఆ క్రమంలో పెద్దిరెడ్డి అనుచరులు మాధవ రెడ్డి, తుకారం లాంటి వారితో పాటు మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాషా, మదనపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి లాంటి వారిపై కేసులు నమోదు అయ్యాయి. తర్వాత కేసు సిఐడికి బదిలీ అయ్యింది. సిఐడి సబ్ కలెక్టర్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ అయిన గౌతమ్ తేజాను అరెస్ట్ చేసింది. తర్వాత అరెస్టులు లేవు, కేసు విచారణ ఎంత వరకు వచ్చిందో తెలియదు. కబ్జాలకు పాల్పడిన వారు మాత్ర ఆ స్థలాలు, భూములను ఏంజాయ్ చేస్తున్నారు. దానికి తోడు బాధితులు బయటకు వచ్చి చెప్పినందుకు వారిపై వేసీపీ కేడర్ కేసులు పెడుతోందంట.వాటితో పాటు తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల సందర్భంగా నకిలీ ఏపిక్ కార్డుల కేసు.. చంద్రగిరి నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో అక్రమాలు, తుమ్మలగుంట చెరువు అక్రమించి ఏకంగా స్టేడియం నిర్మాణం, తిరుపతి నగర పాలక సంస్థ ఇష్యూ చేసిన టిడిఆర్ బాండ్స్ ఇష్యూ ,ఎన్నికల సందర్భంగా రేణిగుంట సమీపంలో గొడౌన్ లో సీజ్ చేయబడ్డ ఎన్నికల సామాగ్రి కేసు, చంద్రబాబుపై అంగల్ల వద్ద దాడి కేసు, కుప్పం రెస్కోలో అక్రమ నియామకాలు, చెరువు ఆక్రమణలు ఇలా చెప్పుకుంటే పోతే వైసీపీ శ్రేణులపై పలు కేసులు నమోదయ్యాయి. వాటికి సంబంధించి ఇప్పటి వరకు జిల్లాలో చెప్పుకో దగ్గ అరెస్టు లు కాదు కదా.. కనీసం కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై కనీసం కేసులు కూడా పెట్టలేదని కూటమి క్యాడర్ మండి పడుతోంది.అయితే తాజా అటవీ భూములను మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఆక్రమణల పర్వం వెలుగులోకి రావడంతో దీనిని సీరియస్ గా తీసుకున్నామని చెప్పడానికి సీఎం, డిప్యూటీ సీఎం విచారణకు అదేశించారు, కలెక్టర్, ఎస్పీలను కూడా విచారణ కమిటీలో సభ్యులుగా చేర్చారు. అయితే దీనిపై పెద్దిరెడ్డి మాత్రం చాల వ్యంగంగా మాట్లాడారు. మీరు ఏం చేయలేరు..అరంభంలో చూపించే హడావుడి విచారణలో ఉండదు కదా అన్నట్లు అయన వ్యంగాస్త్రాలు విసిరారు. దాంతో పాటు సీఎం, డిప్యూటీ సీఎంలను తీవ్ర స్థాయిలో టార్గెట్ చేసారు. మొత్తం మీద ఆయన ప్రభుత్వం ఏమీ చేయలేదన్నట్లు మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది.అనేక అరోపణలకు కళ్ళేదుటే సాక్ష్యాలు కనిపిస్తున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకుపోలేక పోతుంది? అధికారులు వీరికి సహాకరించడం లేదా? మరెందుకు కేసుల విచారణలన్నీ నత్త నడకన నడుస్తున్నాయి? గత ప్రభుత్వం సీఐడీని చాలా సమర్ధంగా పార్టీ కోసం వాడుకుంది. కొన్ని సామాజిక వర్గాల వారికి కనీసం సీఐడీలో పోస్టింగ్ ఇవ్వలేదు. అయితే తాజాగా ఏపీ డిజిపి చేసిన బదిలీలలో వైసీపీని భుజాన మోసిన కీలక అధికారులకు సిఐడిలో పోస్టింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. సిఐడి తో పాటు వివిధ విభాగాలలో పనిచేస్తున్న కీలక అధికారులు ముందుగానే తమ మాజీ బాస్ లకు సమాచారం అందచేస్తున్నారంట. అదే విషయాన్ని వైసీపీ నేతలకు చేరవేస్తూ అలెర్ట్ చేస్తున్నారంట. చంద్రబాబు పోలీసు శాఖ విషయంలో కఠినంగా వ్యవహారించకపోవడంతో ఈ విధంగా విచారణలు నత్తనడకన నడుస్తున్నాయని.. దాంతో ప్రత్యర్థులు మీరేం చేయలేరని ఎదురు దాడి చేస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. వైసీపీ హయాంలో చిత్తూరు జిల్లాలో అనేక దందాలు నడిచినప్పటికి చర్యలు తీసుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉండటం కూటమి శ్రేణులకు మింగుడు పడటంలేదంట.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036